## ఓలా షోరూం మేనేజర్ మాయాజాలం

**రూ.10 లక్షలకు పైగా డబ్బులు తీసుకొని పరార్**

**షోరూం ఎదుట బాధితుల ఆందోళన**

**కేసు నమోదు చేసిన శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీసులు**

శంషాబాద్ రూరల్, జూలై 24: ఓలా షోరూం మేనేజర్ రూ.10 లక్షలకు పైగా డబ్బులు దోచుకొని పరారీ కావడంతో బాధితులు షోరూం ఎదుట ఆందోళనకు దిగారు. ఈ ఘటన బుధవారం శంషాబాద్ పట్టణంలో జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. శంషాబాద్ పట్టణంలోని ఓలా షోరూం మేనేజర్ వర్మ.. తన షోరూంలో ఎలక్ట్రిక్ వాహనాల కోసం బుకింగ్‌కు చేసుకోవాలని, వెంటనే వాహనాలు ఇస్తామంటూ ప్రచారం చేశాడు. దీంతో సుమారు 25 మంది రూ. 10 వేల నుంచి రూ.80 వేల వరకు చెల్లించి వాహనాలు బుకింగ్ చేసుకున్నారు. రోజులు గడుస్తున్నా.. అతడి నుంచి సరైన సమాధానం రాలేదు. విషయం తెలుసుకునేందుకు బాధితులు ఓలా షోరూం వద్దకు వచ్చారు. మేనేజర్ వర్మ అందుబాటులో లేకపోవడంతో అతడికి బాధితులు ఫోన్ చేయగా.. స్విచ్ఛాఫ్ వచ్చింది. రూ.10 లక్షలకు పైగా మేనేజర్ డబ్బులు తీసుకొని పారిపోయినట్లు బాధితులు ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి.. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. దీంతో బాధితులు శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## సికింద్రాబాద్ బోనాల జాతరలో.. 117 మంది పోకిరీల అరెస్ట్

సిటీబ్యూరో, జూలై 24 (నమస్తే తెలంగాణ): సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాల సందర్భంగా షీ టీమ్స్ నిఘాలో 117 మంది పోకిరీలు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారని డీసీపీ కవిత తెలిపారు. రెండు రోజులపాటు జరిగిన బోనాల పండుగలో వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చారు. ఈ సందర్భంగా షీ టీమ్స్ రెండు రోజులు నిఘా ఉంచి.. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిని పట్టుకున్నారు.

# ఫర్నీచర్ గోదాంలో అగ్నిప్రమాదం

**తండ్రి, కూతురు మృతి..**

**భార్య, చిన్న కూతురు పరిస్థితి విషమం**

**స్వల్ప గాయాలతో బయటపడ్డ మరో నలుగురు**

**జియాగూడలో ఘటన..**

**బాధితులను ఆదుకుంటామన్న అధికారులు**

కార్వాన్, జూలై 24: జియాగూడ వెంకటేశ్వరనగర్ కాలనీలోని ఓ ఫర్నీచర్ గోదాంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఓ కుటుంబంలోని తండ్రితో పాటు కూతురు మరణించింది. తల్లి, చిన్న కూతురు ఉస్మానియా దవాఖానలో విషమ పరిస్థితిలో చికిత్స పొందుతున్నారు. జియాగూడ డివిజన్‌లోని వెంకటేశ్వరనగర్ నివాసి ధనుంజయ్ అగర్వాల్ కొన్నేళ్లుగా ఐదు అంతస్తుల సొంత భవనంలో ఫర్నీచర్ తయారీ, గోదాం నిర్వహిస్తున్నాడు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫర్నీచర్ తయారీతో పాటు మొదటి అంతస్తులో ఫర్నీచర్‌కు ఉపయోగపడే సామగ్రిని నిల్వ ఉంచాడు. మరో రెండు అంతస్తుల్లో ఫర్నీచర్ తయారు చేసే కార్మికుల కుటుంబాలు ఉన్నాయి. శ్రీనివాస్(42) ఫర్నీచర్ కార్మికుడి. అక్కడే భార్య నాగరాణి(36)తో పాటు పెద్ద కూతురు శివప్రియ(10) చిన్న కూతురు హరిణితో కలిసి ఉంటున్నాడు. రెండు, మూడో అంతస్తుల్లో మరో రెండు కుటుంబాలున్నాయి. ఇదిలా ఉండగా.. మంగళవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇది గమనించిన మొదటి అంతస్తులో ఉంటున్న శ్రీనివాస్ కుటుంబం బయటకు వెళ్లేందుకు ప్రయత్నించాడు. ఒకే మార్గం ఉండటం, గ్రౌండ్ ఫ్లోర్‌లోనే మంటలు పెద్ద ఎత్తున వ్యాపించడంతో బయటకు వచ్చే ప్రయత్నంలో మొత్తం కుటుంబం మంటల్లో చిక్కుకొని తీవ్ర గాయాలపాలైంది. గమనించిన స్థానికులు పోలీసులకు, ఫైర్ స్టేషన్‌కు సమాచారమిచ్చి, మంటలార్పే ప్రయత్నం చేశారు. గోదాంలో ఫర్నీచర్‌తో పాటు ఫర్నీచర్ తయారీకి ఉపయోగించే సొల్యూషన్, రెక్సిన్, ఎండు గడ్డి ఉండటంతో భారీ ఎత్తున మంటలు ఎగిశాయి. ఘటనా స్థలానికి వచ్చిన ఏడు ఫైరింజన్లు మంటలార్పడంతోపాటు పై అంతస్తులో చిక్కుకున్న ఎనిమిది మందిని కాపాడి.. చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. తీవ్రగాయాలకు గురైన శివ ప్రియ(10) ఉస్మానియా దవాఖానకు చేరుకున్న కొద్ది సేపటికే మృతి చెందగా.. శ్రీనివాస్ (42) చికిత్స పొందుతూ ఉదయం మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. నాగరాణి పరిస్థితి విషమంగా ఉండగా.. ఎనిమిదేండ్ల హరిణి స్వల్ప గాయాలతో చికిత్స పొందుతున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మిగతా నలుగురు మాధవి, లక్ష్మీ బాయి, మేఘనతో పాటు మరొకరికి స్వల్ప గాయాలు కావడంతో చికిత్స అందించి, ఇంటికి పంపించారు. అగ్నిప్రమాద స్థలాన్ని సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్, ఏసీపీ మునావర్ అలీ, కుల్సుంపుర ఎస్‌హెచ్‌ఓ రామస్వామి, హైదరాబాద్ జిల్లా ఆర్డీఓ, ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ సందర్శించారు. ప్రమాద స్థలంలో పంచనామా నిర్వహించారు. బాధితులను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.



భవనం పై అంతస్తులో ఉన్న వారిని రక్షిస్తున్న ఫైర్ సిబ్బంది

### ఒకే కుటుంబంలో..

ఈ అగ్ని ప్రమాదంలో శ్రీనివాస్‌తో పాటు అతడి పెద్ద కూతురు శివ ప్రియ మృతి చెందగా.. అతడి భార్య నాగరాణి విషమ పరిస్థితిలో ఉన్నది. చిన్న కూతురు హరిణి స్వల్ప గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీనివాస్ నాలుగేండ్లుగా ఇదే ఫర్నీచర్ గోదాంలో పనిచేస్తూ కుటుంబంతో కలిసి అక్కడే ఉంటున్నాడు. వివరాలను వెల్లడిస్తూ శ్రీనివాస్ సోదరుడు విష్ణు కంటతడి పెట్టాడు. తాను లాలాపేటలో ఉంటానని, ప్రమాదం జరిగిన వెంటనే శ్రీనివాస్ ఫోన్‌చేయడంతో వచ్చినట్టు విష్ణు చెప్పాడు.

### కనిపించని భద్రతా చర్యలు...

యజమాని ధనుంజయ్ అగర్వాల్ ఎక్కడ కూడా భద్రతా ప్రమాణాలు పాటించలేదని స్థానికులు తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్రమాదం సంభవించడం.. ఆ భవనానికి ఒకే మార్గం ఉండటంతో బాధితులు బయటపడే క్రమంలో గాయపడి ప్రాణాలు పోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భవనం పక్కన కొంత ఖాళీ స్థలం ఉండటంతో అక్కడి నుంచే మిగతా వారిని రక్షించారని స్థానికులు పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన భవనం పక్కనే ఉన్న మరో భవనానికి కూడా మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో నాలుగు ద్విచక్ర వాహనాలు కాలిపోయాయి. ఇదిలా ఉండగా.. గోదాంలో అగ్నిప్రమాదం విషయం తెలుసుకున్న యజమానికి గుండెపోటు వచ్చిందని, అతడిని దవాఖానలో చేర్పించినట్లు స్థానికులు తెలిపారు. జియాగూడలో ఇది మూడో ప్రమాదం, ఇలా మనుషుల ప్రాణాలతో చెలగాట మాడే పరిశ్రమలు, కార్ఖానాలను నివాసాల మధ్య నుంచి తొలగించాలని కార్పొరేటర్ బోయిని దర్శన్ అన్నారు. ప్రజల ప్రాణ నష్టానికి యజమానులతో పాటు సంబంధిత ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాలన్నారు.



రత్నాలయంలో ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు

## రత్నాలయంలో చోరీ

శామీర్‌పేట, జూలై 24: రత్నాలయంలో దొంగలు పడ్డారు. బంగారు, వెండి ఆభరణాలు, పంచలోహ విగ్రహాలు ఎత్తుకుపోయారు. శామీర్‌పేట పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామ పరిధిలోని రత్నాలయాన్ని (శ్రీ వేంకటేశ్వరస్వామి) మంగళవారం రాత్రి నిర్వాహకులు యథావిధిగా మూశారు. బుధవారం ఉదయం నిర్వాహకులు ఆలయానికి వచ్చి చూడగా.. ఆలయంలో దొంగలు పడినట్టు గుర్తించి, పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా పంచనామా నిర్వహించారు. గుడి వెనుక భాగంలో ఉన్న చువ్వలను తొలగించిన ఇద్దరు దుండగులు.. ఆలయంలోకి చొరబడ్డారు. ఆలయంలో నుంచి దేవతామూర్తులకు సంబంధించిన 10 తులాల బంగారు ఆభరణాలు, 13.5 కిలోల వెండి ఆభరణాలతో పాటు 60 కిలోల పంచలోహ విగ్రహాలను దుండగులు ఎత్తుకెళ్లినట్టు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. క్లూస్ టీమ్, డ్వాగ్‌స్క్వాడ్ బృందాలు ఘటనా స్థలాన్ని సందర్శించాయి. పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు పర్యవేక్షణలో ఐదు టీమ్స్ రంగంలోకి దిగాయి. శామీర్‌పేట పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## వ్యాపారుల కొట్లాట.. కత్తిపోట్లు

సుల్తాన్‌బజార్, జూలై 24: వ్యాపారం విషయంలో తలెత్తిన చిన్న వివాదం కత్తి పోట్లకు దారితీసింది. ఈ ఘటన సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసా చారి కథనం ప్రకారం.. ఆగాపుర భరత్‌నగర్‌కు చెందిన సత్తార్ రజాక్ అక్బానీ (38) కోఠి బ్యాంక్ స్ట్రీట్ ప్రాంతంలో వ్యాపారం చేస్తున్నాడు. అదే ప్రాంతంలో పీర్జాదిగూడ నివాసి రాజగోపాల్(45) కూడా వ్యాపారం చేస్తున్నాడు. ఈ నెల 22న రాత్రి సత్తార్ రజాక్ అక్బానీ, శేఖర్, నానీతో కలిసి బ్యాంక్ స్ట్రీట్‌లోని ఎస్‌వీ వైన్ షాపులో మద్యం తాగేందుకు వెళ్లారు. రాజగోపాల్‌ను కూడా వెంట తీసుకెళ్లారు. మద్యం సేవించిన అనంతరం.. వ్యాపారం విషయంలో సత్తార్, రాజగోపాల్ మధ్య గొడవ జరిగింది. మత్తులో ఉన్న సత్తార్ పేపర్ కటింగ్ కత్తితో రాజగోపాల్ ఛాతీ, ఎడమ భాగంలో పొడిచాడు. గాయపడిన రాజగోపాల్‌ను చికిత్స కోసం ఉస్మానియా దవాఖానకు తరలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ మధుసూదన్ కేసు నమోదు చేసి, దాడికి పాల్పడిన సత్తార్‌ను అరెస్టు చేశారు.

## తలపై సుత్తెతో కొట్టి.. హత్య

శేరిలింగంపల్లి, జూలై 24: తలపై సుత్తెతో కొట్టి.. వలస కూలీని దారుణంగా హత్య చేశారు. ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజ్‌కుమార్ (44) బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి వట్టినాగులపల్లిలో ఉంటూ పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. తన సొంతూరు నుంచి మరో ఆరుగురిని కూడా నగరానికి తీసుకువచ్చి.. తనతో పాటు పెయింటింగ్ పనులు చేయిస్తున్నాడు. ఇటీవల రాజ్‌కుమార్ గుత్తేదారుగా వ్యవహరిస్తూ.. భవన యజమానుల నుంచి డబ్బులు తీసుకొని.. పనిచేసిన కూలీలకు డబ్బులు ఇవ్వడం లేదు. కొద్ది రోజులుగా డబ్బుల విషయంలో రాజ్‌కుమార్, మిగతా ఆరుగురు కూలీల మధ్య గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం తోటి కూలీలతో కలిసి మద్యం సేవించిన రాజ్‌కుమార్.. గది బయట కారిడార్‌లో నిద్రపోయాడు. కూలీలంతా గదిలో నిద్రపోయారు. బుధవారం ఉదయం రాజ్‌కుమార్ రక్తపు మడుగులో పడి ఉన్నాడు. గమనించిన స్థానికులు.. ఇంటి యజమానికి సమాచారమిచ్చారు. గచ్చిబౌలి పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. రాజ్‌కుమార్ తలపై సుత్తెతో కొట్టడం వల్లే మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. ఆ ఆరుగురి కూలీలను విచారిస్తున్నామని, వీరిలో ఒకరైన రాంసింగ్ ఈ హత్యచేసి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

## శస్త్ర చికిత్స వికటించి మహిళ మృతి

దుండిగల్, జూలై 24: శస్త్ర చికిత్స వికటించి ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బంధువుల కథనం ప్రకారం.. వరంగల్ నివాసి సరస్వతి(43), దేవాచారి దంపతులు. పెద్ద కుమారుడు ప్రమోద్ డాక్టర్‌గా, చిన్న కుమారుడు దిలీప్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. సరస్వతి ఇటీవల వరంగల్ నుంచి బాచుపల్లిలోని కౌసల్య కాలనీలో ఉంటున్న బంధువుల ఇంటికి వచ్చింది. ఆమెకు కడుపులో నొప్పి రావడంతో ఈ నెల 19న బాచుపల్లిలోని ఎస్ఎల్‌జీ ఆస్పత్రిలో చేర్పించారు. పరీక్షించిన అక్కడి వైద్యులు సరస్వతి హెర్నియాతో బాధపడుతున్నదని, ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు. ఎస్ఎల్‌జీకి చెందిన డా.సతీష్ ఆధ్వర్యంలో 20వ తేదీన ఆమెకు లాప్రోస్కోపిక్ సర్జరీ చేశారు. ఈ సర్జరీలో ఆమె ప్రేగు తెగిపోయింది. దీంతో సరస్వతికి ఈ నెల 22న రెండోసారి ఓపెన్ సర్జరీ చేశారు.అప్పటి నుంచి ఆమె ఆరోగ్యం పూర్తిగా దెబ్బ తినడంతో బుధవారం ఉదయం ఆస్పత్రిలోనే మరణించింది. దీంతో మృతురాలి బంధువులు వైద్యశాల వద్దకు చేరుకుని.. వైద్యుల నిర్లక్ష్యం వల్లే సరస్వతి మృతి చెందిందని ఆందోళనకు దిగారు. చివరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరకుని.. ఆందోళనకారులకు సర్దిచెప్పారు. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### చెప్పుతో కొట్టుకున్న కుమారుడు..

తనతల్లి సరస్వతిని ఎస్ఎల్‌జీ వైద్యశాలలో చేర్పించింది తానేనంటూ మృతురాలి కుమారుడు డా.ప్రమోద్ ఆస్పత్రి ముందు విలపించడం అందరిని కదిలించింది. చికిత్స ఇంత దారుణంగా ఉంటుందని తాను ఊహించలేదని, ఈ తప్పు చేసినందుకు తనను తానే నిందించుకుంటూ తన తల్లి రెండు చెప్పులతో కొట్టుకున్నాడు. పూర్తిగా వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే సరస్వతి మృతి చెందినట్లు పేర్కొన్నారు. చిన్న ఆపరేషన్‌కు వస్తే మనిషి ప్రాణాలే తీశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## 3 నెలల్లో బఫర్ జోన్లను నోటిఫై చేయండి

**హైకోర్టుకు హాజరైన హెచ్‌ఎండీఏ కమిషనర్‌కు ఆదేశం**

హైదరాబాద్, జూలై 24 (నమస్తే తెలంగాణ): హెచ్‌ఎండీఏ పరిధిలోని 3500 చెరువులన్నింటికీ మూడు నెలల్లోగా బఫర్ జోన్లను గుర్తించాలని హైకోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. బఫర్ జోన్‌లను గుర్తించి, నోటిఫై చేసి కార్యాచరణ ప్రణాళిక అందజేయాలని హెచ్‌ఎండీఏ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. రామన్నకుంట చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్ మెంట్ అక్రమ నిర్మాణాలపై హ్యూమన్ రైట్స్ అండ్ కన్జూమర్ ప్రొటెక్షన్ సెల్ ట్రస్ట్ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.అనిల్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం విచారించింది. గత ఆదేశాలకు అనుగుణంగా హెచ్‌ఎండీఏ కమిషనర్ మహమ్మద్ సర్ఫరాజ్ హైకోర్టు విచారణకు ఆన్‌లైన్‌లో హాజరయ్యారు. హెచ్‌ఎండీఏ పరిధిలో 3500 చెరువులకు గాను 2525 చెరువుల బఫర్ జోన్‌లను గుర్తించినట్లు చెప్పారు. మరో 4 వారాల గడువు ఇస్తే మిగిలినవి పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. పిటిషనర్ తరపు న్యాయవాది కల్పించుకుని ఇంకా తుది నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. ఏజీ సుదర్శన్‌రెడ్డి ప్రతివాదన చేస్తూ, రామన్నకుంట ఎఫ్‌టీఎల్ పరిధిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ భవనానికి చెందిన స్థలం కొంత మేర ఎఫ్ టీఎల్ పరిధిలో ఉన్నదన్నారు. తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటి వరకు 230 చెరువుల బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లను గుర్తిస్తూ.. తుది నోటిఫికేషన్ వెలువడిందన్నారు. మరో 2525 చెరువులకు ప్రాథమిక నోటిఫికేషన్ వెలువడిందన్నారు. విచారణ నవంబర్ 4కి వాయిదా పడింది.

# డ్రగ్స్ గ్యాంగ్‌కు.. విద్యార్థులే టార్గెట్

**ఇద్దరి అరెస్ట్**



తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డీఎస్పీ సీహెచ్. శ్రీధర్ బాబు, ఇన్‌స్పెక్టర్ రమేశ్ రెడ్డి, ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డితో కలిసి వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ పి.వెంకట రమణ

వెంగళరావునగర్, జూలై 24: డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరిని తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో, ఎస్ఆర్ నగర్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి 16 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్, సెల్‌ఫోన్ సీజ్ చేశారు. బుధవారం ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్‌లో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డీఎస్పీ సీహెచ్. శ్రీధర్, ఇన్‌స్పెక్టర్ రమేశ్‌రెడ్డి, ఎస్ఆర్ నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డితో కలిసి ఏసీపీ పి.వెంకటరమణ వివరాలను వెల్లడించారు. మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్నట్టు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు మెరుపు దాడి చేశారు. మల్కాజిగిరికి చెందిన ఎల్.మ్యాథ్యు సంజయ్(23) బుధవారం అదే ప్రాంతానికి చెందిన వినియోగదారుడైన డీజే ఆపరేటర్ రాజ్ కుమార్(21)కు ఎస్ఆర్‌నగర్ మెట్రో స్టేషన్ వద్ద డ్రగ్స్ ఇచ్చేందుకు వచ్చాడు. నిఘా పెట్టిన పోలీసులు వారిని పట్టుకొని, 16 గ్రాముల ఎండీఎంఏ మాదక ద్రవ్యాన్ని సీజ్ చేశారు. నిందితుడు మాథ్యూ సంజయ్‌ని విచారించగా.. బెంగళూరుకు చెందిన అసదుల్లా(25) వద్ద మాదక ద్రవ్యాలు కొనుగోలు చేసి, నగరంలో అవసరమైన వారికి విక్రయిస్తున్నట్టు వెల్లడించారు. నిందితుల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి వినియోగిస్తున్న మరో 9 మందిని గుర్తించామని, త్వరలో వారిని కూడా అరెస్టు చేస్తామని ఏసీపీ తెలిపారు. బెంగళూరుకు చెందిన అసదుల్లాను కూడా పట్టుకుంటామన్నారు. యువత, కళాశాల విద్యార్థులే ఎక్కువగా డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని ఏసీపీ తెలిపారు.

## రాగల రెండు రోజులు వర్షాలు..

జూబ్లీహిల్స్, జూలై 24: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాగల రెండు రోజులు గ్రేటర్‌లో పలుచోట్ల తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. బుధవారం నగరంలోని బోరబండ, మహదేవ్‌పురం, గాజులరామారం, జీడిమెట్ల, బాలాజీ నగర్, షాపూర్‌నగర్, హఫీజ్‌పేట, కుత్బుల్లాపూర్, గచ్చిబౌలి, కూకట్‌పల్లి, మూసాపేట తదితర ప్రాంతాల్లో మోస్తరు వానలు కురిశాయి. కాగా, బుధవారం సాయంత్రం వరకు గరిష్ఠ ఉష్ణోగ్రత 26.6 డిగ్రీలు, కనిష్ఠం 23.6 డిగ్రీల సెల్సియస్.. గాలిలో తేమ 89 శాతంగా నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో తల్లి ఆత్మహత్య..

**తల్లి మృతిని తట్టుకోలేక కొడుకు..**

ఎల్‌బీ నగర్, జూలై 24: ఆర్థిక ఇబ్బందులతో తల్లి ఆత్మహత్య చేసుకోగా.. ఘటనతో షాక్‌కు గురైన కుమారుడు ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం.. కొత్తపేటలోని ఎస్ఆర్‌ఎల్ కాలనీలో ఉంటున్న శివ, పద్మ (40) దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు. శివ అనారోగ్యంతో మృతి చెందగా.. కుటుంబ పోషణ భారం పద్మ భుజాన పడింది. కాగా, బుధవారం రెండో కుమారుడు బంధువుల ఇంటికి వెళ్లగా.. తల్లి ఆత్మహత్య చేసుకుంది. పెద్ద కుమారుడు వంశీ (18) తల్లి ఆత్మహత్య చేసుకున్న ఘటనను చూసి, తట్టుకోలేక తాను ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న చైతన్యపురి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి, కేసు దర్యాప్తు చేపట్టారు.

## గంజాయి నిర్మూలనే లక్ష్యంగా.. ఆపరేషన్ ధూల్‌పేట

అబిడ్స్, జూలై 24: ధూల్‌పేటలో ఆగస్టు 31వ తేదీలోపు గంజాయి అమ్మకాలు, రవాణా, వినియోగం లేకుండా నిర్మూలించేందుకు ఆపరేషన్ ధూల్‌పేట్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

### PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-325893

### WATER PROOFING

★ Sree Water Proofing: బిల్డింగ్, స్లాబ్, న్యూ బాత్‌రూమ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంపు, క్రాక్ ఫిల్లింగ్, కెమికల్ కోటింగ్ ఎనీ లీకేజ్ బ్రాండెడ్ కెమికల్స్‌తో చేయబడును. 8497946475.
NT-326046

### GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-325884

### OLD AGE HOME

★ త్రినేత్ర హోంకేర్: వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను, వంట/ఇంటి పని 24 గంటలు చూసుకోవడానికి మీ ఇంటివద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. Ph: 7396857799 / 7396753377.
NT-325772

### PLOT FOR SALE

★ వరంగల్ నేషనల్ హైవే ఫేసింగ్ 121 Sq.yds. జస్ట్ 11 లాక్స్ మాత్రమే, నియర్ యాదాద్రి ఆలేర్ మున్సిపాలిటీ, రిసార్ట్ మెంబర్‌షిప్ ఫ్రీ. మోర్ డీటెయిల్స్: 6304274859.
NT-339533

★ షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027.
NT-333829

★ అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877.
NT-325757

★ Premium Residential Villa Plots for Sale Sadashivpet, Bhongiri, Meerkhanpet, Nandi Wanaparty. Call for more Details: 9553147826.
NT-325756

★ అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి ఆనుకుని 50 ఎకరాల ఫాంల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222.
NT-325754

★ క్లియర్ టైటిల్ కలిగిన HMDA & DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-339538

★ కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్ నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq. yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483.
NT-339539

### PLOT FOR SALE

★ వరంగల్ హైవే, భువనగిరి బైపాస్ ఆనుకుని వివేరా హోటల్‌కి అతి సమీపంలో HMDA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్, Spot రిజిస్ట్రేషన్, Bank Loan available. Ph: 9989032598.
NT-3959

### LAND FOR SALE

★ మన తెలంగాణలో రెండవ హైదరాబాద్‌గా డెవలప్ అవుతున్న వరంగల్ దగ్గరలో కేవలం 15 లక్షలకే 1/2 ఎకరం భూమి ఎర్రచందనం, శ్రీగంధం మొక్కలతో ఇవ్వబడును. Ph: 9177619716.
NT-327680

### FLAT FOR SALE

★ కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070.
NT-326033

### HOUSES AND FLATS

★ Independent House for Sale at Banjara Hills, Gated Come. Flat for Sale and Rent at Banjara Hills. 9000755155.
NT-326284

### WANTED

jobs Apply Now!

★ Recruitment Special Drive: Part Time/Full Time/Work from Home for Women Entreprenuers, Home Makers, Enterprising Youth. Min. Qual: 10th & Above. Age: 18 & above. Call/Wapp: 7038822751, 9849002972.
NT-327695

★ డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి.
NT-075

### TO-LET

★ Large 2BHK Furnished Flat for Rent with Hot Water & AC in Santhosh Nagar Colony, Saidabad, Hyd. Contact: 7286081430.
NT-326045

### CHANGE OF NAME

★ I, Mr. PRABHAKAR SRINIVAS TIRUMALA, Notify that My Father's Name to be Considered for all purposes as DESHBHAKT TIRUMALA vide Adoption Deed No. 10624, Date: 07-08-2006 and Affidavit No. 38AA 290535, Not Late. Shanmukha Rao.
NT-52

★ I, KARANAM HASITA, D/o. Karanam Manoranjan Babu, R/o. Flat No. 222, Venkatadri Block, H.No. 6-207/2, Venkateswara Colony, Saroornagar, R.R. Dist., T.S. have Changed My Mother Name from KARANAM RATNAM to KARANAM RATNA.
NT-321201

★ *I, KASAVAJJULA VENKATA NAGA SRI LAXMI BHARATHI*, D/o. Sri *Kasavajjula Venkata Subramanya Sai Vara Prasad* and W/o. *Sri Penumarty Pavan Kumar*, Employee shall henceforth be known as "P *ENUMARTY BHARATHI*" for the purpose of correction of Mother's Name in My Son's *(PENUMARTY KRISHNA MOHAN)* Passport.
NT-326297

### CHANGE OF NAME

★ I, ALETI SRIKANTH, S/o. Aleti Madan Mohan, H.No. 4-32/1638/2/38A, 2nd Floor, Aditya Nagar, Allwyn Colony, Medchal District-500 072, have Changed My Name to AALETI SRIKANTH REDDY, S/o. Aaleti Madan Mohan Reddy, Dated 25/07/2024.
NT-325773

★ I, YUKTI KAMRA also Called YUKTI KAMARA, D/o. Rajinder Kumar Kamara, R/o. B6 2207, My Home Avatar, ORR Service Road, Narsingi, R.R. Dist.-89, T.S. After Marriage Changed My Name to YUKTI KAMRA MINOCHA, W/o. Saurabh Minocha. Hence both the Names YUKTI KAMRA & YUKTI KAMRA MINOCHA belongs to me.
NT-331201

★ I, KEESARI ISHIKA, D/o. Keesari Pandu Ranga Reddy, Age: 18 years, H.No. 6-1-319/B-311, Hill Colony, Vanasthalipuram, TS-70, do state that My Name has been Changed to KEESARI ISHIKA REDDY.
NT-325899

★ I, SIA PUNJABI, D/o. Avinash Punjabi, R/o. 301 10-2-261, Plot No. 267, West Marredpally, Sec-bad-500 026, TS. I have Changed My Name from SIA AVINASH PUNJABI to SIA PUNJABI for all Records purposes.
NT-325899

★ I, NITIN NEELAY Alias NITIN KUMAR NEELAY, Son of Vishnu Kant Neelay, Residing at Flat No. 105, Block-I, Aparna Serene Park, Masjid Banda Road, Kondapur, Po: Kondapur, Dist: K.V. Rangareddy, Telangana-500 084 have Changed My Name and shall hereafter be known as NITIN NEELAY.
NT-326287

### LOST

★ I, SWARNA. V.KAMBLE, W/o. Vishal.C.Kamble, R/o. H.No. 11-2-105, Street No. 1, Seethaphalmandi, Secunderabad, T.S.-500 061. I have Lost My Original Document in respect of H.No. 11-2-105, Street No. 1, Seethaphalmandi, Secunderabad. Lost/misplaced while travelling in TGRTC Bus. If found, pls. Contact me: 8885889586.
NT-325900

★ I, MALAN BEE, W/o. Late Mohd. Ghouse Querishi, H.No.1-4-464, Bholakpur, Musheerabad, Hyderabad, T.S. I have Lost My Original Sale Deed Document Nos: 2785/1994, Registered on: 15-09-1994, while shifting the House Zamistanpur Musheerabad to Badi Masjid Bholakpur Musheerabad. If found, Ph: 9849227570.
NT-1126

★ నేను, మురారి విజయలక్ష్మి, భర్త: లేటు మురారి దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్రం, కె.వి.రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్, హెచ్.పి. పెట్రోల్ పంపు ఎదురుగా, వి.ఎస్.ఆర్. సెలెస్టియల్ టవర్స్, ఎ-బ్లాక్, ఫ్లాట్ నెం. 310రు, పిన్-500 055. నా యొక్క ఒరిజినల్ దస్తావేజు నెం. 4092/1991ను వెతకగా, ఎంత వెతికినను దొరకలేదు. కావున, ప్రజానీకానికి సదరు ఒరిజినల్ దస్తావేజు నెం. 4092/1991ను కనుగొనిన లేక దొరికిన నా యొక్క చిరునామాకు వాపసు ఇవ్వగలరు. ఇంకనూ తెలియజేయునది ఏమనగా, సదరు డాక్యుమెంట్ దొరికినవారు సంప్రదించండి. ఫోన్: 9291404503.
NT-325770

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
చిక్కడపల్లి, సికింద్రాబాద్: 9182777202
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం: 9182777126
ఉప్పల్, తార్నాక: 9182777806
L.B.నగర్, వనస్థలిపురం: 9182777209
దిల్‌సుఖ్‌నగర్: 9182777805
B.N.రెడ్డి నగర్: 9182777204
కూకట్‌పల్లి: 9182777205



(రూల్ 30 ది కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 అనుసరించి)
రీజినల్ డైరెక్టర్ సమక్షంలో
ఆగ్నేయ ప్రాంతీయం
కంపెనీల చట్టం, 2013, కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13(4) మరియు కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30(6)(a) విషయంలో
మరియు
ఆశ్రిత డయాటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
దాని నమోదిత కార్యాలయం: డోర్ నం. 5-5-35/206, ప్రశాంత్‌నగర్ (IE), 1వ అంతస్తు, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072 విషయంలో ...అర్జీదారు

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, కంపెనీ దాని నమోదిత కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నుండి తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైకి మార్చేందుకు వీలు కల్పించడానికి 18 జూలై 2024 గురువారం ఉ. 10.00 గంటలకు నిర్వహించబడిన అసాధారణ జనరల్ మీటింగ్‌లో ఆమోదించబడిన ప్రత్యేక తీర్మానం ప్రకారం కంపెనీ సంస్థాపన పత్రం మార్పును ధృవీకరించాలని కోరుతూ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 క్రింద రీజినల్ డైరెక్టర్‌కు దరఖాస్తు చేయాలని కంపెనీ ప్రతిపాదించినది. సదరు కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం ప్రతిపాదిత మార్పు ద్వారా ప్రయోజనం ప్రభావితం అయ్యే ఎవరేని వ్యక్తి అతని/ఆమె ప్రయోజన స్వభావం మరియు ప్రతివాదం కారణాలను తెలియజేస్తూ అఫిడవిట్ ద్వారా మద్దతునిచ్చే అతని/ఆమె అభ్యంతరాలను ఈ నోటీస్ ప్రచురణ తేదీ నుండి పద్నాలుగు రోజులలోగా 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్ తాటి అన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వద్ద రీజినల్ డైరెక్టర్‌కు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపవలెను లేదా బట్వాడా చేయవలెను లేదా బట్వాడా చేయబడాలి, ఒక కాపీని సదరు దరఖాస్తు కంపెనీకి డోర్ నెం. 5-5-35/206, ప్రశాంత్‌నగర్ (IE), 1వ అంతస్తు, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072 వద్ద దాని నమోదిత కార్యాలయానికి పంపవలెను.

దరఖాస్తుదారు ఆశ్రిత డయాటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తరపున
వినాయక్ వైకుంఠ భట్ (DIN:00895491), మేనేజింగ్ డైరెక్టర్
తేది: 18-07-2024, ప్రదేశం: హైదరాబాద్



केनरा बैंक కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) सिंडिकेट Syndicate

**కెనరా బ్యాంక్**
**స్పెషలైజ్డ్ అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్: హుబ్బళ్లి**

Ref: CB/ARMB/HUB/F.No-24/2024-25/DK

**స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన కెనరా బ్యాంక్, కాలబురగి మెయిన్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు **రుణగ్రహీత/హామీదారు (1) M/s మానసాదేవి బేకర్స్ ప్రైవేట్ లిమిటెడ్, కార్యాలయం:** 6-3-855/10/ఎ, 4ఎ, సమాజ్‌పతీజీ అపార్ట్‌మెంట్స్, నీరజ్ పబ్లిక్ స్కూల్ లేన్ సమీపాన, గ్రీన్ పార్క్ హోటల్ ఎదురుగా, అమీర్‌పేట్, హైదరాబాద్-500016, తెలంగాణ మరియు **హామీదారులు:** 1) **శ్రీ విష్ణు దత్త్‌గుప్తా, డైరెక్టర్,** 2) **శ్రీ అజయ్ కుమార్ అగర్వాల్, డైరెక్టర్,** 3) **శ్రీ విశేష్ గుప్తా, డైరెక్టర్,** 4) **శ్రీమతి కరుణ అగర్వాల్, డైరెక్టర్,** 5) **శ్రీమతి ఆషా నుండి కెనరాబ్యాంక్, స్పెషలైజ్డ్ అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హుబ్బళ్లికు ఉన్నబకాయి రూ. 6,97,19,447/- (ఆరు కోట్ల తొంబై ఏడు లక్షల పందొమ్మిది వేల నాలుగు వందల నలబై ఏడు రూపాయలు మాత్రమే) ప్లస్ 01-07-2024 నుండి తదుపరి వడ్డీ మరియు వ్యయాలు/చార్జీలు రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన" 12-08-2024**న విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ**

16188.00 చ.మీటర్ల విస్తీర్ణం కలిగి, గ్రామం కేసరటగి హోబ్లి కసబ తాలుకా గుల్బర్గా జిల్లా గుల్బర్గా పరిధిలో నందూర్ కేసరటగి ఇండస్ట్రియల్ ఏరియాలో సర్వే నం. 61లో ప్లాట్ నం. 198Aగా పిలువబడే భూమి మరియు భవనం యావత్తు, **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నం. 198/B, **పడమర:** 18.00m వెడల్పు, KIADB రోడ్, **ఉత్తరం:** ప్లాట్ నం. 211, **దక్షిణం:** 30 మీటర్ల వెడల్పు PWD రోడ్.

**రిజర్వు ధర: రూ. 398.00 లక్షలు బయానా: రూ. 39.80 లక్షలు**

బయానాను 09.08.2024న లేదా ఆలోగా సా.4.00 గం.కు డిపాజిట్ చేయవలెను. బ్యాంకుకు తెలిసినంత వరకు ఆస్తిపై ఎలాంటి తాకట్టు రుణభారాలు లేవు.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ **(www.canarabank.com)**లో ఏర్పాటు చేసిన 'ఇ-వేలం' లింక్‌ను రిఫర్ చేయండి లేదా ఏదేని పనిరోజున కార్యాలయ వేళల్లో సంప్రదించండి: **చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హుబ్బళ్లి, ఫోన్ నం:9480696809, 9874084535, 7903600526 & 9008223722.**

**తేది: 23-07-2024** **సం/- అధీకృత అధికారి**